ఊహించని విధంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా

- వలసల నుంచి ఉపాధి అందించే స్థాయికి జిల్లా ఎదగడం
- కష్టపడే యువతకు అన్ని విధాలా అండగా ఉంటాం
- దళితబంధు యూనిట్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పేపర్ ప్లేట్ల యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 9 ప్రభాతవార్త: వలసల జిల్లాగా పేరుగాంచిన మహబూబ్‌నగర్ యువత వలసలు వెళ్లే దశనుంచి స్థానికంగానే తాము ఉపాధి పొందడంతో పాటు మరో పదిమందికి ఉపాధి చూయించే స్థాయికి ఎదగడం ఎంతో సంతోషించదగ్గ విషయమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జడ్చర్ల - మహబూబ్‌నగర్ మార్గంలో మల్లెబోయినపల్లి తండా వద్ద దళితబంధు పథకం ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన బ్రిక్స్, ఆర్గానిక్ పేపర్ ప్లేట్ల యూనిట్‌ను మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత వెనుకబడిన జిల్లాగా ఉన్న మహబూబ్‌నగర్ అభివృద్ధి చెందిన జిల్లాగా గుర్తింపు తెచ్చుకుందని మంత్రి తెలిపారు. రాజధానికి సమీపంలో ఉన్నందున మన జిల్లా అభివృద్ధికి అవకాశమే లేదని కొందరు పేర్కొన్నారని, అది తప్పని ఇప్పుడు నిరూపణ అయిందన్నారు. జిల్లా కేంద్రం ఊహించని విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందని తెలిపారు. యువత అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, తమతో పాటు పది మందికి ఉపాధి అందించే వారికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దళితబంధు పథకం ద్వారా అనేక మంది నిరుద్యోగులు జీవితంలో స్థిరపడుతున్నారని మంత్రి తెలిపారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్లు కోరమోని నర్సింహులు, దోరేపల్లి లక్ష్మి రవిందర్, వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోంది: మంత్రి

వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 9 ప్రభాతవార్త: దశాబ్దాలుగా సామాజికంగా ఎంతో వెనుకబడిన వాల్మీకి బోయలకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవాబ్‌పేట రోడ్డులోని బోయపల్లిగేట్ సమీపంలో ఉన్న వాల్మీకి రామాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ అంశంపై న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాయపరమైన చిక్కులను అధిగమించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. వాల్మీకి బోయలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. సమాజంలో అందరు బాగుండాలనే ఉద్దేశంతో ప్రతిఒక్క కులానికి స్థలాలనిచ్చి ప్రభుత్వపరంగా ఆదుకుంటున్నామన్నారు. వాల్మీకులకు బైపాస్ సమీపంలో ఎంతో విలువైన ఎకరా స్థలం కేటాయించామని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సైతం నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వాల్మీకి సంఘం, పాలమూరుసాహితి సంయుక్తఆధ్వర్యంలో యువకవి కోలంట్ల రామకృష్ణ రచించిన వాల్మీకి మొగ్గలు పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అంతకు ముందు రామాలయంలో మంత్రి ప్రత్యేక పూజలునిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, వైస్ చైర్మన్ గణేష్, జడ్పీ డిప్యూటి సిఇఓ మొగులప్ప, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వి. కృష్ణయ్య, కోస్గి ఎక్సైజ్ సిఐ బాలకృష్ణ, మాజీ హెచ్ఎం వెంకటయ్య, యుగందర్‌నాయుడు, పులి జమున, ఉప్పరి తిరుమలేష్, డా. భీంపల్లి శ్రీకాంత్, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అన్ని విధాలా అండగా ఉంటాం: మంత్రి

మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు9 ప్రభాతవార్త : మైనార్టీలకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్, మోతి నగర్‌లోని మోతి మసీదులో మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మిలాద్ ఉన్ నబి సందర్భంగా రక్తదానం చేయడం, రక్తదాతలు ప్రాణదాతలుగా మారడం చాలా గొప్ప విషయమని మంత్రి తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని షాదీ ముబారక్, ఇమామ్ మౌజిలకు గౌరవ వేతనం, రంజాన్ తోపా వంటి అనేక సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం తీసుకువచ్చినట్లు వివరించారు. పట్టణంలోని అబ్దుల్ ఖాదర్, షాషాబ్‌గుట్ట దర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. భారీ వర్షాల వల్ల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీలు, రోడ్ల అభివృద్ధి కోసం సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకుపోయి ఒక్క రోజులో రూ. 100 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న ముదిరాజ్, మార్కెట్ కమిటి చైర్మన్ రెహమాన్, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు అన్వర్‌పాషా, షఫీ, పాషా, కౌన్సిలర్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంలో మంత్రి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు9 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లాలో తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యాపారాలు భారీగా పెరిగాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రజలకు ఆస్తులు ఇవ్వలేకపోవచ్చు కాని వారు కాపాడుకున్న ఆస్తుల విలువ మాత్రం ఊహించని విధంగా పెంచామని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ క్రిస్టియన్ కాలనీలో ఉన్న ఆర్యవైశ్య హాస్టల్‌లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా హాజరైన ఆర్యవైశ్యులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత మన జిల్లా పరిస్థితి అయిపోయిందని చాలామంది పేర్కొన్నారని, కానిఅప్పటి నుంచే జిల్లా కేంద్రంఎవరు ఊహించనివిధంగా బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతోందని ఆయన తెలిపారు. పట్టణంలో రోడ్లు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడంతో అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. తెలంగాణకు ముందు పట్టణంలో వ్యాపారాలు చేసే వారిని కొందరు ఇబ్బందులు పెట్టిన సంఘటనలు జరిగాయని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ వ్యాపారికి కూడా చిన్న ఇబ్బంది లేకుండా చేశామని ఆయన వివరించారు. అన్ని రంగాల్లో మహబూబ్‌నగర్ అభివృద్ధి చెందుతోందని, భవిష్యత్తులో మహానగరంగారూపుదిద్దుకో బోతుందని ఆయన పేర్కొన్నారు. వ్యాపారాలు చేసే వారికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కోరమోని నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్నముదిరాజ్, మార్కెట్ కమిటి చైర్మన్ రెహమాన్, వైస్ చైర్మన్ గణేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాలాది రామ్మోహన్, నాయకులు చెరుకుపల్లి రాజేశ్వర్, ఎదిరె ప్రమోద్‌కుమార్, శ్యామ్, కుమారస్వామి, సాయికిశోర్, భాస్కర్, కన్నయ్య, చక్రధర్‌గుప్త, హేమలత, బాలమణి, కౌన్సిలర్లు రాషద్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

గురుకుంటను మాడల్ విలేజ్‌గా మారుస్తాం

- ఎంఎస్ఎన్ అధినేత మన్నె సత్యనారాయణ్‌రెడ్డి, ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- కంపెనీ సీఎస్ఆర్ నుండి 2కోట్ల 34 లక్షల నిధులు మంజూరు
- సేవాతత్వం అభినందనీయం: మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు

గురుకుంటలో సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న దృశ్యం

నవాబుపేట,అక్టోబర్ 9,ప్రభాతవార్త: తాము పుట్టి పెరిగిన మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం గురుకుంట గ్రామాన్ని సొంత నిధులతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మాడల్ విలేజ్‌గా మారుస్తామని ఎంఎస్ఎన్ అధినేత మన్నె సత్యనారాయణ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారంఎంఎస్ఎన్ కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) లో భాగంగా 2కోట్ల 34 లక్షల నిధులతో గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి,సీసీ రోడ్డు పనులకు జిల్లా కలెక్టర్ వెంకట్రావు సమక్షంలో శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు కరణం ప్రతాప్, గాండ్లరవిలు అతిథులను సన్మానాలతో స్వాగతం పలికారు. ఎంఎస్ఎన్ అధినేత మన్నె సత్యనారాయణ్‌రెడ్డి ,ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డిలుమాట్లాడుతూ తాము ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీని స్థాపించి దాదాపు 15వేల మందికి ఉపాధిని కల్పించామని,సామాజిక బాధ్యతలో భాగంగా కంపెనీల పరిసర గ్రామాల్లో కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. తాము పుట్టి పెరిగిన గురుకుంట గ్రామం, గ్రామస్తులపై తమకున్న తమకున్న ప్రేమ,బాధ్యతల్లో భాగంగా కంపెనీ సీఎస్ఆర్ నిదులతో గ్రామాన్ని పూర్తిగా మదరనైజ్ చేసి సమస్యలు లేని మాడల్ విలేజ్‌గా మారుస్తామని అన్నారు. అలాగే గ్రామంలో కార్పోరేట్ స్థాయిలో హాస్పిటల్, స్కూలును నిర్మించి భవిష్యత్తు తరాలకు ఉచిత విద్య,వైద్యాన్ని గ్రామంలోనే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అందిస్తామని హామీనిచ్చారు.

మాట్లాడుతున్న ఎంఎస్ఎన్ అధినేత మన్నె సత్యనారాయణ్‌రెడ్డి

సేవాతత్వం అభినందనీయం: జిల్లా కలెక్టర్ వెంకట్రావు

ఎంఎస్ఎన్ అధినేత మన్నె సత్యనారాయణ్‌రెడ్డి,ఎంపి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యుల సేవానిరతి అభినంధనీయమని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. గురుకుంట గ్రామంలో అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అత్యంత ఉన్నత స్థానాన్ని పొందినా పుట్టి పెరిగిన గ్రామాన్ని మరువకుండా సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు కేటాయించడం అభినంధనీయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కరణం ప్రతాప్, గాండ్లరవి, ఎర్రోళ్లశ్రీను, కాంట్రాక్టర్ బాలకిష్టారెడ్డి, పురుషోత్తం, మహిపాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, పాండు, మధు, చంద్రకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, దరిపల్లిజంగయ్య పాల్గొన్నారు.

నారాయణపేట కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కోయహర్ష

నారాయణపేట,అక్టోబరు 9 ప్రభాతవార్త: నారాయణపేట నూతన కలెక్టర్‌గా నియమితులైన కోయ శ్రీహర్ష ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గద్వాల జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేస్తూ బదిలీపై వచ్చిన ఆయన ఉదయం 10.55 గం.లకు కలెక్టరేట్‌కు చేరుకోగా ఆయనకు అదనపు కలెక్టర్లు కె. చంద్రారెడ్డి, పద్మజారాణి, ఆర్డీఓ రామచంద్రనాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పుష్పగుచ్చాలిచ్చి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అదనపు కలెక్టర్లు కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లోకి తీసుకెళ్లగా ఆ తర్వాత కలెక్టర్ కోయహర్ష తొలిదస్త్రంపై సంతకం చేసి బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత జిల్లా అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, తదితర వివరాలపై కలెక్టర్ మాట్లాడారు.

వాగులో గల్లంతైన వారి ఆచూకీ లభ్యం

- వాగు దగ్గర బైఠాయించిన విపక్ష నాయకులు, మృతుల బంధువులు
- మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్
- బొల్లి సాయి మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు చర్య





(ఫైల్)

నీటిలో తేలిన చెన్నమ్మ అలియాస్ సంతోష మృతదేహం

నీటిలో తేలిన పరిమళ మృతదేహం, పరిమళ (ఫైల్)

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 9 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా మదనాపురం మండలం సరళాసాగర్ ఊకచెట్టు వాగు వరదనీటిలో శనివారం ముగ్గురు గల్లంతు కాగా వారిలో ఇద్దరి మహిళల ఆచూకీ లభ్యమైంది. ఆదివారం రామన్‌పాడు జలాశయంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్థానిక జాలరులు గాలింపు చేపట్టగా చెన్నమ్మ అలియాస్ సంతోష, ఆమె కుమార్తె పరిమళ మృతదేహాలను వెలికితీశారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించినట్లుఎస్ఐ మంజునాథ్ రెడ్డి తెలిపారు. గల్లంతైన వారిలో యువకుడుబొల్లిసాయి కుమార్ మృతదేహం కోసం జలాశయంలో ఇంకా గాలింపు చర్యలు కొన సాగుతున్నాయని ఎస్ఐ తెలిపారు. అంతకు ముందు మృతుల కుటుంబాలను ఆదుకోవాలని మృతదేహాలను అప్పగిం చాలని డిమాండ్ చేస్తూ బీసీ పొలిటికల్ జేఏసీ రాచాల యుగంధర్ గౌడ్, టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూదన్ రెడ్డి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమెక్రసీజిల్లా నాయకులు సాంబశివుడు, సీసీఎం నాయకులు మండ్ల రాజు,నిక్సన్‌లు బాదిత కుటుంబ సభ్యులతో కలిసి మినీ కాజువే పై దాదాపు 6గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేవరకు తమ నిరసన విరమించబోమని వంతెనపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి వల్లే వాగు వరదనీటిలో అమాయకప్రజలు తమప్రాణాలను కోల్పోతున్నారని ఆరోపించారు. 5ఏళ్ల క్రితం బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేపట్టిన పనులు చేపట్టకపోవడం దారుణమన్నారు. బ్రిడ్జి నిర్మించి ఉంటేఇలాంటి ప్రమాదాలు జరిగేవి కావని ఆరోపించారు. తక్షణమే వంతెన నిర్మాణాన్ని చేపట్టి బాదిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వచ్చే వరకు తాము నిరసన విరమించబోమని భీష్మించారు. మధ్యలో అదనపు కలెక్టర్‌డి.వేణుగోపాల్ బాదితకుటుంబ సభ్యులతో మాట్లాడే ప్రయత్నం చేసినప్పటికి ఎమ్మెల్యే రావాలని పట్టుబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ జేఏసీ సీపీఎం పార్టీల నాయకులు బాదిత బంధువులు ఉన్నారు.

విజేతులకు బహుమతుల ప్రదానం

వెల్దండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శ్రీ పాండురంగనాయక దేవాలయంలో ప్రతిష్టించిన ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కుర్చీల ఆటల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు ఆదివారం నిర్వాహకులు, బాలికల విభాగంలో రమ్య, వర్షిణీ, మహిళా విభాగంలో సరస్వతి, అలీవేలు, ప్రభావతి, విమలమ్మలమ్మలకు గ్రామ వార్డు సభ్యులు వై.కృష్ణారెడ్డిలు, సుధాకర్‌రెడ్డిలు బహుమతులను ప్రధానం చేశారు. అమ్మవారి వడిబియ్యం వండి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవార్‌పేట్ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి వడిబియ్యంతో బియ్యాన్ని వండి భక్తులకు నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పూరి రమేష్, పీఆర్ఓ మిర్యాల రాజయ్య, పాండు రంగనాయక దేవాలయ సభ్యులు వీరారెడ్డి, అరుణమ్మ, దివ్య, తేజ, ప్రవళిక, సరిత, విజయమ్మ, లక్ష్మమ్మ, అంజనమ్మతో పాటు తదితరులు ఉన్నారు.

ముగ్గురు చావులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

- అసమర్థ, అవినీతి ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలి
- బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న దృశ్యం

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్9 ప్రభాతవార్త: మదనాపురం మండలంలోని ఊకచెట్టు వాగులో ముగ్గురు గల్లంతై ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, వారి చావులకు ఎమ్మెల్యే అసమర్థత, ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని వారి కుటుంబాలకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా మదనాపురం-ఆత్మకూరు మధ్యన ఊకచెట్టు వాగులో ముగ్గురు గల్లంతై 18 గంటలవుతున్న గాలింపు చర్యలు చేపట్టకపోవడంపై బాదిత కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఊక చెట్టు వాగు పై వంతెన నిర్మాణం కొరకు 2007 జనవరి 25న రూ.9.25కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారని కానీ నేటికీ పనులు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. సరళసాగర్ ప్రాజెక్టు ఆటోమెటిక్ సైఫన్ సిస్టమ్ కలిగి ఉండడంతో వరద ఉధృతి ఎక్కువైనప్పుడు గేట్లు ఆటోమెటిక్ గా ఓపెన్ అవుతాయని దీంతో ఊకచెట్టు వాగుపై నీటి ప్రవాహం ఎక్కువై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతూ ఉంటుందని పేర్కొన్నారు. శంఖుస్థాపన చేసి 6సంవత్సరాలు గడుస్తున్నా పనులు ఎందుకు చేపట్టడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. గతనెలలో ప్రైవేట్ కళాశాలకు చెందిన లెక్చరర్ ఇదే వాగులో పడి గల్లంతై మృతి చెందిన కూడా స్థానిక ఎమ్మెల్యే గాని అధికారులు కాని ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై మండిపడ్డారు. ఇప్పటివరకు దేవరకద్ర నియోజకవర్గంలో చెక్ డ్యాములపేరుతో ఇసుక, ప్రాజెక్టుల పేరుతో మట్టి తీసుకుపోవడం తప్ప నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసిందేమి లేదన్నారు. ఊకచెట్టు వాగులో గల్లంతై చనిపోయిన ముగ్గురి చావులకు బాధ్యత వహించి అసమర్థ, అవినీతి ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాదిత కుటుంబ సభ్యులతో పాటు బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు కావలి మధులత, మహీందర్ నయుడు, కౌకుంట్ల సర్పంచ్ కిషన్ రావు, సీఐటీయూ నాయకులు బొబ్బిలి నిక్సన్, విష్ణు,రాము, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

- వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

వాల్మీక మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న అధికారులు, నాయకులు

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్9 ప్రభాతవార్త: రామాయణాన్ని మధుంకావ్యంగా మలిచి మానవజాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడు, ఆదికవి వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి సూచించారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని ఐడీఓసీ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో పలిని ఆయన వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ ఉన్నతమైన ఆదర్శాలను, మానవతా విలువలను రామాయణం ద్వారా మనకు అడగడుగున బోధిస్తుందని, వాల్మీకి సంస్కృతంలో మొట్టమొదట కావ్యాన్ని రచించి మనకు అందిచారని ఆయన వివరించారు. సమాజ ఉద్ధరణకు ఎలాంటి సాహిత్యం కావాలో, అలాంటి సాహిత్యాన్ని ఉత్తమమై రీతిలో విశ్వమానవునికి సన్మార్గాన్ని చూపిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని అన్నారు. వాల్మీకి రామాయణాన్ని అనుసరించి ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, గొప్పగా ఎదగాలని, ధర్మమార్గాన్ని, వాల్మీకి బోధనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ ప్రజలకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపలన వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి, సామరస్యాలకు ప్రతీక మిలాద్ ఉన్ నబీ

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మంత్రి డా.చిన్నారెడ్డి

పెబ్బేరు రూరల్,అక్టోబర్ 9 ప్రభాతవార్త: ప్రపంచశాంతి, సోదరభావం, స్నేహశీలతకు, ప్రతిరూపమైన మహ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా పెబ్బేరు మండల జామియా మాజీద్ కమిటీ పిలుపు మేరకు విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి డా.చిన్నారెడ్డి జామియా మసీదులో ముస్లిం సోదరులను కలిసి ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రమొని రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, భీముడు, బుచ్చిబాబు, ఎండి అప్తర్, ఎండి షకిల్, హరుణ్, రషీద్, ఎండి అతీఫ్ పాష, జాంగిర్, ఎండి సాధిక్, మైనుద్దీన్, ఎండి రహీమ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థినికి ఘనంగా సత్కారం

-క్రీడల్లో రాణించి దేశానికి మంచిపేరు తీసుకురావాలి: మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

అచ్చంపేట అర్బన్,అక్టోబరు9 ప్రభాతవార్త: క్రీడల్లో రాణించి దేశానికి మంచిపేరు తీసుకురావాలని డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేటలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఉప్పునుంతల గ్రామ డిప్యూటి సర్పంచ్ దొంతు పుల్లమ్మ, పుల్లయ్యల కూతురు భాగ్యలక్ష్మి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలో 800,1500 మీటర్లలో గోల్డ్ మెడల్ సాధించినందుకు ఘనంగా సత్కరించారు. అనంతరం ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి ప్రత్యేకంగా రూ. 50 వేల నగదు బహుమతి ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ, యువకులు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆదేవిదంగా మరెన్నో మెడల్స్ సాధించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నల్లమల్ల ప్రాంతాన్ని గుర్తించి క్రీడ

తల్లికూతురు మృతితో ఘొల్లుమన్న కౌకుంట్ల

◆మదనాపూర్ కాజ్‌వే వద్ద గల్లంతైన తల్లికూతుర్ల మృతదేహాలు లభ్యం

◆కౌకుంట్లలో అలుముకొన్న విషాదం

◆కాజ్‌వే వద్దకు తరలివెళ్ళిన గ్రామస్థులు

దేవరకద్ర మండలం కౌకుంట్లలో మృతుల ఇల్లు

దేవరకద్ర రూరల్,అక్టోబరు 9 ప్రభాతవార్త: గ్రామానిక చెందిన తల్లికూతుర్లు ఒకే సారి మృత్యువు ఒడికి చేరడంతో ఆ గ్రామమంతా ఘొల్లుమంది. జరిగిన సంఘటనను వారు జీర్ణించుకోలేక పోతున్నారు. పండుగకు వెళ్ళిన వారు ఏకంగా శవాలుగా తిరిగొచ్చారు.కురిసిన వర్షాలు వారిపట్ల శాపాలుగా మారాయి. విడదీయలేని మమతానురాగాల బందం తీరనిలోకాలకు చేరింది. ఆ ఇంట్లో వారు ఎంతో గారా భంగా పెంచే గారాల పట్టి తల్లితో పాటు తాను కూడపరలోకానికి పయనమైంది. దేవరకద్ర మండలం కౌకుంట్లలో ఈ విషాదకర సంఘటన జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కౌకుంట్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జయరాజ్,సంతోషమ్మ దంపతులకు కొడుకు,కూతురు ఉన్నారు. అయితే దసరా పండుగకు సంతోషమ్మ తన కూతురు పరిమళను తీసుకొని ఇటీవల పుట్టిల్లైన కొత్తకోటకు వెళ్ళింది. ఈ నెల 8న తీరుగు ప్రయాణంలో సంతోషమ్మ అక్క కొడుకు సాయికుమార్ చిన్నమ్మ సంతోషమ్మ,పరిమళను బైక్‌పై తీసుకొని విడిచిపెట్టడానికి కౌకుంట్లకు బయలు దేరాడు. కురిసిన వర్షాలకు సరళాసాగర్ స్పిల్‌వేస్ ఒక్కసారిగా తెరుచుకోవడంతో మదనాపూర్ వద్ద నున్న కాజ్‌వే నిండుగా ప్రవహిస్తుంది. అయితే ఆ కాజ్‌వేను దాటుతుండగా బైక్‌పై నుండి కిందికిపడి వాగులో ముగ్గురు కూడ కొట్టుకపోయి గల్లంతయ్యారు. రాత్రి కావడంతో వారి ఆచూకి లభించలేదు. వాగులో గల్లంతైన తల్లికూతుర్లు సంతోషమ్మ,పరిమళల మృతదేహాలు ఆదివారం 12 గంటలకు లభ్య మయ్యాయి.సాయంత్రం5 గంటలకు సాయికుమార్ మృతదేహం కూడ లభ్యమైంది. వీరందరి మృ తదేహాలను పోస్టుమాస్టమ్ నిమిత్తం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే సారి తల్లి కూతుర్లు సంతోషమ్మ,పరిమళల మృతితో కౌకుంట్లలో విషాదఛాయలు అలుముకొన్నాయి. విషయం తెలుసుకొన్న గ్రామస్థులు అధికసంఖ్యలో సంఘటన స్థలానికి తరలివెళ్ళారు.

సంతోషమ్మ(ఫైల్)

పరిమళ (ఫైల్)

పదో తరగతిలో పాఠశాలలో పరిమళ ఫస్ట్‌ర్యాంకు..

వాగులో గల్లంతై మృతిచెందిన యువతి పరిమళ ఇటీవల ప్రకటించిన పదవతరగతి పరిక్షపలితాలలో మొదటిర్యాంకులో ఉత్తీర్ణురాలైంది. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరిమళ పదవతరగతి చదివింది. అయితే పరిమళ మృతితో పాఠశాల ఉపాధ్యాయులు,సాటి విధ్యార్థులు జరిగిన సంఘటనను వారు జీర్ణించుకోలేక పోతున్నారు. మృతురాలి కుటుంబసభ్యులకు వారు సానుభూతిని తెలియజేశారు.

కౌకుంట్లలో అలుముకొన్న విషాదం: దేవరకద్ర మండలం కౌకుంట్లలో తల్లికూతుర్ల మృతితో తీవ్ర విషాద ఛాయలు అలుముకొన్నాయి. గ్రామంలో ఏ నోట విన్న ఈ సంఘటననే చర్చించుకొంటున్నారు. ఒకే కుటుంబానికి చెందిన తల్లికూతుర్లు సంతోషమ్మ,పరిమళల మృతిని గ్రామస్థులు జీర్ణించుకోలేక పోతున్నారు. మృతుల కుటుంబసభ్యులు తట్టుకోలేక పోతున్నారు. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతుల కుటుంబసభ్యులను సర్పంచ్ స్వప్నకిషన్‌రావు,జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్,యంపీటీసీ కిష్టన్న, వైస్ యంపీపీ తుమ్మల సుజాత,గ్రామ నాయకులు శ్రీకాంత్,తుమ్మల శేఖర్‌రెడ్డి,నరసింహ్ములు, కృష్ణ గోపాల్, అంజనేయులు,సాంభశివుడు తదితరులు పరామర్శించారు.

మహిళలకు అన్ని రంగాలలో సమాన హక్కులు కల్పించాలి

పాన్‌గల్,అక్టోబర్9 ప్రభాతవార్త: మహిళలకు అన్ని రంగాలలో సమాన హక్కు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రేమొద్దుల గ్రామంలో ఆదివారం ఐద్వా సదస్సు చివరి రోజు ముగింపు కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు జ్యోతి తో కలిసి మల్లు లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను విస్మరిస్తున్నాయని ఆమె మండిపడ్డారు. మహిళల హక్కులే మానవ హక్కులన్న మహనీయుల స్ఫూర్తితో పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు. మహిళలను వంచనకు గురి చేసే విధంగా ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బెల్టు షాపులను ఏర్పాటు చేయడం పురుషులను తాగుబోతులుగా ప్రభుత్వాలు మారుస్తున్నాయని మండిపడ్డారు. మహిళలపై దేశంలో, రాష్ట్రంలో ఒక్కడో ఒక చోట ప్రతిరోజు అత్యాచారాలు, హత్యతలు జరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిలీల, ఎ.లక్ష్మి, జిల్లా నాయకురాలు రాణి, మంజుల, ఆకాశవాణి, కవిత, పద్మ, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అమరచింత,అక్టోబర్9 ప్రభాతవార్త: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అమరచింత మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ ప్రజలను కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో 1వ వార్డులో ప్రతి ఆదివారం 10.గంటల10 నిమిషాల డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వార్డులో కలియతిరుగుతూ నిల్వ నీటిని పాలద్రోలారు. నిల్వ నీటి వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వస్తాయని ప్రజలు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. అలాగే మురుగు కాల్వలో దోమల నివారణ స్ప్రే చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ ఎం.లక్ష్మి వెంకటేష్, ఎం.ప్రభాకర్, రఘు, సంగీత, మున్సిపలన సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

గండీడ్,అక్టోబరు 9 ప్రభాతవార్త: మండల పరిధిలోని లింగాయపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చెన్నకృష్ణయ్య, ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మండల టిఆర్ఎస్ కండువా కప్పి స్వాగతం పలికారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చిన్న కృష్ణయ్యతో పాటు మరో నలభై మంది పార్టీలో విలీనమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ వల్ల అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో నడుస్తు న్నామన్నారు. అందరు కలిస్తేనే అభివృద్ధి పథంలో నడుస్తామని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్ర మంలో మండల ప్రజాప్రతినిధులు, లింగాయపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉపసర్పంచ్ ఆశన్న, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

09ఎంబిఎన్ఆర్ 14: పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

డీబీఎస్‌యూ స్టేట్ ప్రెసిడెంట్‌గా ఆనందం

నవాబుపేట,అక్టోబర్ 9,ప్రభాతవార్త: దళిత బహుజన శ్రామిక యూనియన్ తెలంగాణ స్టేట్ ప్రెసి డెంట్‌గా మండలంలోని గురుకుంట గ్రామానికి చెందిన చింతకింది ఆనందం ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.శనివారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం సమావేశం సందర్భంగా ఆనందంను స్టేట్ ప్రెసిడెం ట్‌గా నియమిస్తూ సంఘం జాతీయ నాయకులు నియామక పత్రాన్ని అందజేశారు.మండలానికి చెందిన అనందం డీబీఎస్‌యూ స్టేట్ ప్రెసిడెంట్‌గా నిమితులవడంతో ఆదివారం మండల డీబీఎస్‌యూ ప్రెసిడెం ట్ కొనింటిబాలయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆనందంను పూలు శాలువాలతో ఘనంగా సన్మా నించారు.కార్యక్రమంలో సంఘం నాయకులు కోటమ్మ, నర్సిములు, మాసన్న, కొనింటిరఘు, శ్రీనివా సులు, రాజు,కృష్ణ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై శ్రీకాంత్‌కు ఘనంగా వీడ్కోలు

నవాబుపేట,అక్టోబర్9,ప్రభాతవార్త: గత మూడు సంవత్సరాలుగా సమర్థవంతంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మండల ఎస్సై సీహెచ్ శ్రీకాంత్‌ను ఆదివారం మండల నాయకులు,యువకులు ఘన సన్మానాలతో వీడ్కోలు పలికారు.కరోనా కష్టకాలంలో సైతం ప్రాణాలను లెక్కచేయకుండా జనాలకు ధైర్యాన్నిస్తూ ఫ్రెండీపోలీసింగ్‌తోశాంతి భద్రతలను పరిరక్షి స్తూ బెస్ట్ అధికారిగా పేరొందిన ఎస్సై శ్రీకాంత్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలనని కోరుతూ పూలు,శాలువాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలుకుతూ నూతన ఎస్సైగా బాధ్యతలను స్వీకరించిన పురుషోత్తంకు స్వాగతం పలికారు.కార్యక్రమంలో నాయకులు శ్రీరాంనరేశ్, పల్లెగడ్డబాలు, రామకృష్ణ,వేణు,రఘు,నారాయణ,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ ఆర్థిక సహాయం

కల్వకుర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త: గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందిన ఆటో డ్రైవర్ షఫీ కుటుంబాన్ని ఆదివారం మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. మృతుడి కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అన్ని విధాలఅండగా ఉంటామన్నారు. సమాజ సేవయే ప్రధాన లక్ష్యంగా మిత్ర ఫౌండషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కల్వకుర్తి, అక్టోబర్ 9, ప్రభాతవార్త: మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని బారా రబ్బీల్ అవ్వల్ రోజున ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ప్రతి ఏటా మస్జీద్‌లలో అంగరంగా వైభవంగా నిర్వహించుకుంటారు. శనివారం రాత్రి మస్జీద్‌లను విద్యుద్దీపాలతో శోభయామనంగా అలంకరించి ప్రత్యేక నమాజ్‌లను చేపట్టారు. కల్వకుర్తి మున్సిపాలిటితో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో చేపట్టారు. ఆయా మస్జీద్‌లలోని మత గురువులు మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మొహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్రను వివరించారు. బారా రబ్బీల్ అవ్వల్ రోజున ముస్లిం సోదరులు ప్రతి ఏటా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను నిర్వహించుకుంటారని వారు పేర్కొన్నారు. ప్రవక్త బోధనలు సమాజంలో ఐకమత్య స్ఫూర్తిని పెంచాయని వారు సూచించారు. మొహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో మనందరం శాంతి, సహజీవనం, సోదర భావంతో మెలుగాలని వారు కోరారు. ప్రతి ఒక్కరు సర్వత్రా సుఖ, సంతోషాలతో వర్ధిలాల్లని ప్రత్యేక బోధన గావించారు. మస్జీద్‌లో మత గురువు గురించి బోధించిన సందర్భంగా మస్జీద్ కమిటీల ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మొహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ఆదివారం ముస్లిం సోదరులు జులూస్ నిర్వహించారు. ముస్లింలు పెద్ద సంఖ్యలో జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. మొహమ్మద్ ప్రవక్త సూక్తులను బోధిస్తూ జులూస్ కార్యక్రమం కల్వకుర్తి పట్టణంలోని పుర వీధుల గుండా, గ్రామాల్లోని పురవీధుల గుండా నిర్వహించారు.అనంతరం ఆయా మస్జీద్‌ల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కల్వకుర్తి నాయకులు తాహేర్‌అలీ, ఏజాస్, సత్తార్, మక్సూద్, ఫారుఖ్, మక్బూల్, షాన్‌వాజ్‌ఖాన్, జహీర్, నాసర్, సాజీద్, అంజద్‌ఖాన్, అరిఫొద్ధిన్, యాహియాఖాన్, మసూద్, సోఫి, ఖుద్దుస్, మహమూద్, అఖీల్, మొహమ్మద్, మార్చాల మస్జీద్ మౌలానా అక్రమ్ బాబా, మార్చాల ముస్లిం మైనార్టీ సోదరులు ఖాజామైనుద్ధీన్, నజీరొద్ధిన్, నిజామొద్దిన్, ఖాజా, నిజాం సర్కార్, యూసుఫ్, జాఫర్ హుస్సేన్, తాజుద్ధిన్, షపీ, ఇర్ఫాన్, ఖాదర్, ఇర్ఫాన్ సిద్ధిచ, యాఖుబ్, సికిందర్, ఖాజా (డాన్), వహిద్, లాలమొహమ్మద్, రహీం ఆటో, రఫి, సాజీద్‌పాషా, అన్వర్, నజీర్, అక్రమ్, అరిఫ్, అక్రమ్, ముస్తాఫా, ఫేరోజ్, బాబు తదితరులు ఉన్నారు.

వెల్దండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త: మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలను వెల్దండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలో మస్జీద్ వద్ద శనివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం మస్జీద్ వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు గావించి జులూస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులు ఎండీ.అలీమ్, మస్జీద్ కమిటీ అధ్యక్షులు సాజీద్‌లు మాట్లాడుతూ మక్కాలో మొహమ్మద్ ప్రవక్త జన్మించారని, చిన్నప్పటి నుంచే దైవ చింతన కలిగి ఉండటంతో నిరాడంబర జీవితాన్ని గడిపారన్నారు. ముస్లిం మతంలో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. ప్రేమ, సహనం,శాంతి, సామరస్యాలను మొహమ్మద్ ప్రవక్త బోధించారని, ప్రపంచ దేశాలన్ని మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారన్నారు. అదే విధంగా మస్జీద్ వద్ద కీర్‌ను పంచి పెట్టారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, నాయకులు నారాయణనాయక్, అలీ, మట్ట వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, రమేష్‌లు ముస్లిం సోదరులను కలిసి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ యత్ అధ్యక్షులు సమీర్ అహ్మద్ షేక్, మస్జీద్ మత గురువు సుల్తాన్, మైనార్టీ సోదరులు హుస్సేన్ అల్లాజీ, సాధిక్, ఖలీమ్, అఫ్రోజ్, జహీర్, ఇమ్రాన్, సద్దాం, హామీద్,మన్సూర్, మునీర్, అరిఫ్, రషీద్, అయ్యూబ్, అలీ, అఫ్జల్, దుర్వేష్, నయీం, జహంగీర్, మాజీద్, ఫారుఖ్, ఖలీల్, వలియోద్ధిన్ తదితరులు ఉన్నారు.

జడ్చర్ల, అక్టోబరు9 ప్రభాతవార్త: మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకుని ఆదివారం జడ్చర్లలో మిలాద్ ఉన్ నబి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం రాత్రి మసీదుల్లో, ఇళ్లల్లో జాగరణ, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా ఆదివారం ఉదయం పట్టణంలోని మైమన్ మజీద్ నుండి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కూరగాయల మార్కెట్, నేతాజీ చౌరస్తా మీదుగా సిగ్నల్‌గడ్డ హౌసింగ్ బోర్డు కాలనీ వరకు కొనసాగింది. అక్కడినుంచి కావేరమ్మపేట మదర్సా ప్రాంగణానికి ర్యాలీ చేరుకుంది. ర్యాలీ అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇదిలా ఉండగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

మక్తల్,అక్టోబరు 9 ప్రభాతవార్త: మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజు (మిలాన్ –ఉన్ –నబీ) సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాహార్‌పేటలాల్ మసీద్ నుండి పట్టణ పురవీధుల్లో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు పండ్ల రసం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త బోధనలైన దాతృత్వం, కరుణ,ధార్మిక చింతన,సర్వ మానవ సమానత్వం, ఐకమత్య ం మానవాళికి సదా అను సరణీయంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పాలు, నీళ్లలా ప్రజలంతా మత, కుల, ప్రాంత వర్గ బేధాలు లేకుండా పండుగలు జరుపుకుంటున్నారన్నారు. జిల్లా కేంద్రంలోని ఈద్గా ప్రహరీ గోడకు రూ. 2.05 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపేట,అక్టోబర్ 9 ప్రభాతవార్త: గోపాలపేట మండలంలో ఈద్‌మిలద్–ఉన్–నబీ జయంతిని ముస్లిం సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ముస్లిం సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్రదాన రహదారిల గుండా ముస్లిం సోదరులు ర్యాలీ గా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

తెల్కపల్లి,అక్టోబరు 9 ప్రభాతవార్త: మండల కేంద్రంలో పరిసర గ్రామాల్లో ఆదివారం మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా ఖురాన్ పఠనం చేపట్టిమిలాద్‌ఉన్ నబీ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మండల పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించి దర్గాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నిర్వాహకులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బంధుమిత్రులకు విందు భోజనాలను ఏర్పాటు చేశారు.

జులూస్ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

ముస్లిం సోదరులకు పండ రసం అందజేస్తున్న ఎమ్మెల్యే

లింగాల,అక్టోబరు 9 ప్రభాతవార్త: ముస్లింలు దేవుని దూతగా విశ్వసించే మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే ఈద్ మిలాద్ ఉన్‌నబీను మండల కేంద్రమైన లింగాలలో ఆదివారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా జామా మసీదును విద్యుద్దీపాలతో అలంకరించారు. శనివారం రాత్రి మసీద్ ఆవరణలో జాగరణ చేశారు. కొందరు ఉపవాసం ఉన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం మహ్మద్ ప్రవక్త జీవితం ఆయన బోదనలను గుర్తు చేసుకుంటూ ఖురాన్ పఠనం చేశారు. జామా మసీదు ఆవరణలో ఆదివారం అన్నదానం చేశారు. ప్రజల్లో శాంతి చేకూరి మనుషులంతా ఐక్యంగా ఉండాలని ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త సందేశం మనలో ప్రతి ఒక్కరిని సామరస్యం, సౌభ్రాతృత్వం మార్గంలో ముందుకు సాగేలా ప్రేరేపిస్తుందని సర్పంచ్ కోనేటి తిరుపతయ్య అన్నారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కోనేటి తిరుపతయ్యను మజీద్ కమిటి ఆధ్వర్యంలో సన్మానించారు.కుల, మతాలకతీతంగా పలువురు నాయకులు, అదేవిధంగా కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పూజారి వెంకటయ్య పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు ఇస్మాయిల్, సర్దార్,అజీమ్, షఫి, రఫి,నజీర్, మొక్తర్, సజ్జు,ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించాలి, ప్రశ్నించడం నేర్చుకోవాలి

- సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మొలక్యులర్ బయాలజీ (సిసిఎంబి) శాస్త్రవేత్త చందన చక్రవర్తి

మక్తల్,అక్టోబరు 9 ప్రభాతవార్త: మన ఎదుగుదలకు ఆటంకంగా ఉన్న ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ప్రశ్నించాలని, ప్రశ్నించడంతోనే మహిళలు ఎన్నో రంగాలలో ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు. మనం ప్రశ్నించడంతో పాటు మన పిల్లలకు ప్రశ్నించడం నేర్పాలన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర మహాసభల జెండా విష్కరణతో 2వ రోజు ప్రారంభమయ్యాయి. పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు కె.రమ జెండావిష్కరణ చేయగా ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు పి. నారాయణమ్మ ఆహ్వాన ప్రసంగం చేశారు. అనంతరం సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మొలక్యులర్ బయాలజీ (సిసిఎంబి) శాస్త్రవేత్త చందన చక్రవర్తి ప్రారంభ ఉపన్యాసం చేశారు. తరతరాలుగా పితృస్వామ్యం అన్ని రంగాలలో మహిళలను అణిచి ఉంచిందని, స్వతంత్రం అనంతరం వచ్చిన చట్టాలు మహిళల ఎదుగుదలకు తోడ్పడ్డాయని, పైలట్లుగా, ఇంజనీర్లుగా, వైద్యులుగా ప్రధాని లాంటి అత్యున్నత పదవులు చేపట్టే స్థితికి చేరుకున్నారు. కాని పితృస్వామ్య సమాజానికి ప్రతీకలుగా ఉన్న ఆర్ఎస్ఎస్ భావాలు అధికారంలోకి వచ్చాయని, అవి మను సంస్కృతిని తిరిగి ప్రతిష్టించే పనికి పూనుకుంటున్నాయని అన్నారు.ఇది చాలా ప్రమాదకర ధోరణి అన్నారు. స్వేచ్ఛ పథంలో ప్రయాణించాలను కుంటున్న మహిళలకు పితృస్వామ్యం అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తోందన్నారు. ఆడ,మగ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, అయినప్పటికి మంగళవారంరిపోర్టు ఇస్తే అమ్మాయిగా, శనివారంరిపోర్టు ఇస్తే అమ్మాయిగా దొంగ పద్దతుల్లో ఇవి కొనసాగుతున్నాయని అన్నారు. అది ఆ జంటలో మహిళా నేరంగా మోపి అబ్బాయి మరోపెళ్లి చేసుకుంటున్నాడని,అలా ఒక వ్యక్తి ముగ్గురిని పెళ్లి చేసుకున్నప్పటికి పిల్లలు కాకపోవడంతో స్మెర్మ్ పరీక్షలు చేయిస్తే అతనికే స్పెర్మ్ సమస్య ఉన్నట్టు తేలిందన్నారు.సమాజంలో శాస్త్రీయ దృక్పదం పెంపొందించాలని,అందుకు ప్రతి సమస్యపై ప్రశ్నించడం అలవర్చుకోవాలని, ప్రశ్నించడాన్ని శాస్త్రీయ అధ్యయనంలో జతచేసి పోరాటంలో భాగం కావాలన్నారు. అయితే అది మనం మన కుటుంబం నుండే మొదలు పెట్టాలని కోరారు. మన పిల్లల పెంపకంలో కూడా ఆడ,మగ వివక్ష లేకుండా ప్రతి పనిలో సమానంగా వారిని భాగం చేయాలన్నారు. వారిలో తెలుసుకోవాలనే కుతూహలాన్ని మనపని ఒత్తిడితో అణిచివేయకుండా వారు స్వేచ్ఛగా ప్రశ్నించేలా ఎదగనివ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గోదావరి, సహాయ కార్యదర్శిలు కల్పన, విజయలక్ష్మి, రాష్ట్ర కమిటి సభ్యులు శిరోమణి, ఝాన్సి, లలిత, సంధ్య, స్వరూప, లక్ష్మిబాయి, విజయ,లక్ష్మి,సావిత్రి, పిఓడబ్ల్యుజిల్లా అధ్యక్షురాలుశారద, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కార్యదర్శి సౌజన్య,సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి మాధవితో పాటు వేలాది మంది మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చందన చక్రవర్తి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ శిబిరం

మక్తల్,అక్టోబరు 9 ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత డయాబెటిక్ శిబిరం నిర్వహించారు. అధ్యక్షుడు సూగూరు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో సుమారు 75 మందికి పైగా ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 11న లయన్స్ సేవా భవనం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఉంటుందని, కంటి సమస్యలు ఉన్నవారు ఆధార్‌క

అట్టడుగు వర్గాల కోసమే బీఎస్పీ స్థాపన

- బీఎస్పీ మండల అధ్యక్షులు యాదగిరి

రాజాపూర్,అక్టోబరు9 ప్రభాతవార్త : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మాన్యవర్ కాన్షీరాం వర్ధంతి వేడుకలు రాజాపూర్ ముఖ్య కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్షులు కాకర్జాల యాదగిరి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరామ్ ఆనాడు అట్టడుగు వర్గాల కోసం మనకంటూ ఒక రాజకీయ పార్టీ ఉండాలనే సంకల్పంతో బీఎస్పీ పార్టీని స్థాపించడం జరిగింది. ఆయన చిన్నతనంలోనే అనేక ఇబ్బందులను ఎదుర్కొని ఒక సైంటిస్టుగా పని చేయడం జరిగింది. భారతదేశంలోని అతిపెద్ద రాష్ట్రమైనటువంటి ఉత్తరప్రదేశ్‌లో 4 సార్లు అధికారాన్ని చేజిక్కించుకోవడం జరిగింది. యూపీలో బహుజన సమాజ్ పార్టీ ఏర్పడిన తర్వాత పేదలకు భూములు పంచడం మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రవేశపెట్టడం జిల్లాకు ఒకటి మల్టీ నేషనల్ ఆసుపత్రిని ప్రవేశపెట్టడం ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మాజీ ఐపిఎస్ అడిషల్ డిజిపి డా. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీ పార్టీలోని చేరిన తర్వాత తెలంగాణలో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయమని చెప్పడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నికల్లో బీఎస్పీ పార్టీనుండి అభ్యర్థిని బిసి సామాజిక వర్గానికి చెందిన అందోజు శంకరాచార్యను నియమించడం జరిగింది. మరి టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి పార్టీ ఆధిపత్య సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే టికెట్లు ఇవ్వడం జరిగింది. కానీ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిసిలకు 70 సీట్లు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. అందులో భాగంగానే మునుగోడు ఉప ఎన్నికల్లో బిసి అభ్యర్థిని ఖరారు చేసిన ఘనత రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌కు చెప్పడం జరిగింది. మునుగోడు ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగురవేయడం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు కావలి రంజిత్, మిద్దె యాదయ్య, మిద్దె గోపాల్, గువ్వల రవి, వినోద్, శ్రీను, నరేష్, గోవర్ధన్, సత్యం, మహేష్, శంకర్, భాస్కర్, కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి

గోపాలపేట,అక్టోబర్9 ప్రభాతవార్త: మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనే లక్ష్యంగా వాల్మీకి రామాయణం రచించారని ఆయన అన్నారు. అనంతరం గండి ఆంజనేయస్వామి దర్శించుకొని అక్కడి ఉన్న వాల్మీకి విగ్రహానికి పూల మాల వేశారు.ఆయన వెంటటీడీపీ నాయకులు బి.రాములు, అచ్చుత రామా రావు, వెంకటయ్య యాదవ్, నందిమల్ల అశోక్, జోగు శాంతన్న, రాజు, తదితరులు ఉన్నారు.

సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి వాల్మీకి మహర్షి

వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వంగూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త: అన్నదమ్ముల అనుబంధం, భార్యభర్తల అనురాగం, పితృవాఖ్య పరిపాలన లాంటి ఎన్నో విషయాలను సూచించిన మహావ్యక్తి వాల్మీకి మహర్షి అని వాల్మీకి బోయ వంగూరు మండల అధ్యక్షులు శేఖర్ కొనియాడారు. ఆదివారం వంగూరు మండల కేంద్రంలో వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాల్మీకి జయంతి కార్యక్రమానికి వాల్మీకి సంఘం జిల్లా కన్వీనర్ రమేష్, బీసీ సంక్షేమ సంఘం మండల కన్వీనర్ జువ్వ కృష్ణయ్య హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కాశయ ధ్వజాన్ని మండల కన్వీనర్ శేఖర్ ఎగురవేసి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి మండల అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ నైతిక విలువలను, కుటుంబ బాధ్యతలను ఆచరించేలా సమాజానికి స్ఫూర్తినిచ్చారని ఆయన కొనియాడారు. వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి సాంస్కృత భాషకు ఆదికవిగా ప్రసిద్ధిచెందారని ఆయన పేర్కొన్నారు. వాల్మీకి కులస్థులను ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని, చరిత్ర కలిగిన వాల్మీకి కుటుంబాలను అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వాలు ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించివారిని ఆదుకోవాల్సి నబాధ్యత ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవోలు వెంకటేష్ ముదిరాజ్, వాల్మీకి సంఘంనాయకులు వెంకటస్వామి, పర్వతాలు, కృష్ణయ్య, బక్కయ్య, లింగయ్య,పర్వతాలు,రామస్వామి, సలేశ్వరం, గణేష్, భీమయ్య, నర్సింహ్మలు, మన్యంకొండ, చంద్రమౌళి, రాజన్న స్వామి, ఎల్లగౌడ్, జంగయ్య, రమేష్, గెల్వయ్య, తిరుపతయ్య ఉన్నారు.

వాల్మీకి జీవితం నేటి తరానికి ఆదర్శం

-బిసి వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్,అక్టోబరు 9 ప్రభాతవార్త: భారతీయ సనాతన ధార్మిక స్థాపన మహర్షి వాల్మీకి ద్వారా జరిగిందని, ఆయన జీవితం ఆదర్శణీయమని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ అన్నారు. ఆదివారం వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతులు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అనిల్ ప్రకాష్ మాట్లాడుతూ ధర్మం, సత్యం,సోదరభావం,ప్రజాపాలన రామాయణంలో కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తాయన్నారు. ఈ గ్రంథానికి వాల్మీకి రూపకర్త అని అన్నారు. మనిషి పుట్టుకతోనే పితృరుణం, దేవరుణం, రుషి రుణం ఉంటాయని, రుషికి ఎంత రుణపడి ఉండాలో సనాతన ధర్మం వివరిస్తుందన్నారు. మానవుడు రుషికి పుట్టుకతోనే రుణపడి ఉండాలన్నారు. అలాంటి రుషుల్లో రామాయణ రూపకర్త వాల్మీకి మహర్షి అని అన్నారు. రామాయణం కేవలం ఒక కావ్యం కాదని, మానవ జీవితానికి దిక్సూచి లాంటిదని అన్నారు. రామాయణాన్ని ఆచరిస్తే సమాజంలో పగలు, ప్రతీకారాలు, ద్వేషాలు ఉండవన్నారు. కార్యక్రమంలో వెనుకబడిన సంక్షేమశాఖ సహాయ అధికారి శ్రీధర్‌జీ, చిలకమ్మ జనార్ధన్, వివిధ కులసంఘనాయకులుపాండిచారి,అరవిందచారి,నిరంజన్ పాల్గొన్నారు.

నూతన ఆసరా పింఛన్ల పంపిణీ

కృష్ణ,అక్టోబరు 9 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల కేంద్రంలో అర్హులైన నూతన పెన్షన్ లబ్దిదారులకు ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన ఆసరా పింఛన్లను గ్రామ సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్యామలమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 57 సంవత్సరాలు ఉన్న లబ్దిదారులకు,వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకునూతనఆసరా పెన్షన్‌లుమంజూరు చేయడంసంతోష కరమన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి వెంకటయ్య, గ్రామసర్పంచ్ రాజు పాల్గొన్నారు.

గురువు కుటుంబానికి ఆర్థిక సాయం

లింగాల,అక్టోబరు9 ప్రభాతవార్త: చిన్నతనంలో ప్రైవేట్ పాఠశాలలో విద్యాబుద్ధులునేర్పిన గురువు కుటుంబానికి ఆపద వస్తే ఆర్థిక సాయం అందించి ఉదారత చాటు కున్నారు పూర్వ విద్యార్థులు, వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన లింగాలకు చెందిన యజ్ఞ నారాయణశర్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చందగా ఆయన కుటుంబం ఆపదలో ఉండడంతో చలించి పోయిన శ్రీవాణి విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు రూ.40 వేలుఆర్థిక సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచారు. యజ్ఞ నారాయణ శర్మ శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా తమ చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్పించారని,తమ భవిష్యత్తుఉజ్వలంగా ఉండాలని ఎల్లప్పుడు ఆకాంక్షించేవారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. పెద్దదిక్కు కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పూర్వ విద్యార్థులు సేకరించిన రూ. 40 వేలను మృతుని సతీమణి పద్మకు అందించారు. కార్యక్రమంలో చందులాల్, నర్సింహ, నర్సింగ్, మాధవచారి, వరప్రసాద్, హరికృష్ణ, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

ఘనంగా కాన్షీరాం వర్ధంతి వేడుకలు

తెల్కపల్లిలో కాన్షీరాం వర్ధంతిలో పాల్గొన్న బీఎస్పీ నాయకులు

తెల్కపల్లి,అక్టోబరు 9 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో బిఎస్పీ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నాయకులు నల్లవెల్లి శ్రీను ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాన్యవర్ కాన్షీరాం బహుజనుల కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన కృషి వల్లే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నాలుగుసార్లు మాయావతి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెల్కపల్లి మండల బీఎస్పీ పార్టీ కన్వీనర్ రెడ్డపాకుల శివశంకర్, నాయకులు బాలరాజు, పెద్దకొత్తపల్లి నాగరాజు, రాజేష్, అచల్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో లేగదూడ మృతి

మూసాపేట,అక్టోబరు9 ప్రభాతవార్త: మండలంలోని చక్రాపూర్ గ్రామంలో రైతులు, గొర్రెల కాపరులు భయాందోళనతో తమ గేదెలను, ఆవులను రాత్రిపూట పొలాల దగ్గర ఉంచడానికి జంకుతున్నారు. ఎక్కడి నుండి చిరుత దాడి చేస్తుం దోనని భయపడుతూ పంట పొలల వద్దకు కాపలాకు కూడా వెళ్లడానికి భయ పడుతున్నారు. మొన్న కురువ మల్లయ్య గొర్రెల మందపై దాడిచేసి రెండు గొర్రెల ను చిరుత తిన్నదని అటవిశాఖ అధికారులు నిన్న అర్జున్ తిక్క బుచ్చన్న లేత దూడపై శనివారం రాత్రి చిరుత లేగదూడను చంపేసింది. పొట్ట భాగంలో తిని వేసి వదిలి వెళ్లింది. ఉదయమే యజమాని బుచ్చన్న తన పొలం వద్దకు వెళ్లి పశువుల దగ్గ చూడగాదూడ మృతి చెందిందని గ్రామ సర్పంచ్ శైలజ ప్రకాష్‌రెడ్డికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. సర్పంచ్ వెంటనే అటవిశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా చక్రాపూర్ బీట్ ఆఫీసర్ శశికళ ఘటన స్థలాన్ని చేరుకుని చిరుత జాడలను గుర్తించి ఇది ఖచ్చితంగా చిరుతనే దాడి చేసిందని ఆమె చెప్పారు. రైతులు పంట పొలాలకు ఒంటరిగా వెళ్లకుండా తమ పశువులను రాత్రిపూట ఇంటి దగ్గరికి తీసుకువెళ్లాలని, గొర్రెల కాపరులు అటవి ప్రాంతం వైపు గొర్రెల మందలను నిలపరాదని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ వర్షాకాలం సీజన్ వల్ల చిరుత జాడలను తిరిగే ప్రాంతాలను గుర్తించలేకపోతున్నామన్నారు. చిరుతను పట్టుకోవడానికి ఇది సరైన సమయం కాదని అన్నారు. అధికారులు చిరుతను పట్టుకునే క్రమంలో ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో చక్రాపూర్ అటవిశాఖ బీట్ ఆఫీసర్ శశికళ, గ్రామ సర్పంచ్ శైలజ ప్రకాష్‌రెడ్డి, రైతులు బుచ్చన్న, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు అభిమన్యురెడ్డి ఆర్థిక సాయం

రంగారెడ్డి గూడలో ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

రాజాపూర్,అక్టోబరు 9 ప్రభాతవార్త: రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామంలో గోనెల శంకరమ్మ (77) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డికి తెలిపిన వెంటనే బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ప్రకటించి, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5 వేలఆర్థిక సహాయాన్ని యువసేన నాయకుల ద్వారా అందిం చారు. కార్యక్రమంలో కుమార్‌రెడ్డి, బాబా, కృష్ణయ్య, శ్రీను, యాదగిరి, బ్యాగరి రవి, శేఖర్, టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

దళిత నాయకత్వాన్ని అణచివేసేందుకు కుట్ర

◆బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శివశంకర్

ఖిల్లాఘణపురం,అక్టోబర్9 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మండల బీజేపీ ప్రదాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూదళిత నాయకత్వాన్ని అణచివేసేందుకు టీఆర్ఎస్ పార్టీకుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దళిత జాతిని విచ్ఛి న్నం చేయడానికి అంగబలం. ఆర్థిక బలం ఉపయోగి స్తున్నారని అన్నారు. దళిత నాయకత్వాన్ని ఎదగనివ్వకుండా నిరంతరం కుట్ర పూరిత చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. పూర్వకాలం నుండి హైందవ సమాజం జరుపుకుంటున్న విజయదశమి ఉత్సవాల్లో భాగంగా యాచా రం ఎంపీపీ కొప్పు సుకన్య బాష నాయకత్వంలో వహిస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే జీర్ణించుకోలేక తన అణుచరులతో భౌతిక దాడులకు పాల్పడడం క్షమిం చరాని చర్యగా అభివర్ణించారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దళిత వ్యతిరేకిగా మారి ప్రోటోకాల్‌గా విస్మరించి దళిత ఎంపీపీ అయిన సుకన్య బాషను అవమానిం చారని పేర్కొన్నారు. ఎంపీపీ కి పెరుగుతున్న ఆదరణను చూసి భయపడి తనకు రాజకీయ ప్రత్యర్థులగా మారి ఓడిస్తారని ఎమ్మెల్యే భయపడుతున్నారని గుర్తు చేశారు. దళిత సామాజిక వర్గాలలో కలతలు పెంచి పోషిస్తున్నారని అన్నారు. దళితులపై దాడులు పునరావృతం చేస్తే ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ నాయకులు నరసింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడుకు తరలిన బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త: మునుగోడులో జరగనున్న ఉప ఎన్నిక సన్నాహక సమావేశానికి వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మునుగోడుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని, మునుగోడు ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దొందు దొందేనని పేర్కొన్నారు. తరలి వెళ్లిన వారిలో సంజీవ్‌యాదవ్, మాజీ ఎంపీపీ జయప్రకాష్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అలీ, లింగం, జగన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వాల్మీకి రామాయణం ప్రపంచంలోని గ్రంథాలకు ప్రామానికం

●ఎంపీపీ కృష్ణా నాయక్ ●శాపూర్‌లో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ఖిల్లాఘణపురం,అక్టోబర్ 9 ప్రభాతవార్త: మండల పరిధిలోని శాపూర్ గ్రామంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి సంఘం సభ్యులు దాతల సహకారంతో వాల్మీకి విగ్రహ ప్రతిష్టను కన్నుల పండుగగా వేదపండితుల మంత్రోచ్చరణ మంగళ వాయిద్యాల మధ్య ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ కృష్ణా నాయక్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రాసిన రామాయణ కావ్యం ప్రపంచంలోని గ్రంధాలకు ప్రమానికంగా నిలిచిందని అన్నారు. త్రేతాయుగంలో వాల్మీకి రాసిన రామాయణంలో అన్నదమ్ముల, తల్లిదండ్రుల అనుబంధాలు బాంధవ్యాలను, ఆప్యాయతలను కావ్యంలో క్షుణ్ణంగా వివరించారని తెలిపారు. 24 వేల శ్లోకాలు రాసి వాల్మీకి ప్రజానికానికి దిశానిర్దేశం చేశారని తెలిపారు. నాటి కావ్యంలోని శ్లోకాలు నేటికి బ్రాహ్మణుల వేదమంత్రాలలో ఉచ్చరిస్తున్నారని గుర్తు చేశారు. రామాయణ కావ్యం లేకుంటే రాముడు ని దేవుడిగా ఎవరూ గుర్తించే లేరని అన్నారు. రామాయణంతో జ్ఞానసమపార్చన కలుగుతుందని ప్రపంచానికి ప్రేమానురాగాలు తెలియజేసినట్లు వివరించారు. హిందూ సమాజానికి ఆదర్శ ప్రాయుడిగా వాల్మీకి నిలిచారని అన్నారు. ఆదికవి గా మారి లోకంలోని కావ్యాలకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. వాల్మీకి జీవితంలో చేసిన తప్పులకు పాపాలకు పరిహారంగా రామాయణాన్ని మహాకావ్యంగా మలిచారని అన్నారు. రామా..అని పలకలేని వాల్మీకి రామాయణాన్ని రచించి గురువుగా మారారని గుర్తు చేశారు. వాల్మీకి విగ్రహ ప్రతిష్ట చేయడమే కాదు దాని సంరక్షణ ముఖ్యమని మహర్షిని గురువుగా పూజించాలని అన్నారు.వాల్మీకి బోయలకే సమస్త మానవాళికి ఆదర్శప్రాయుడని అభిప్రాయపడ్డారు. గ్రామఅభివృద్ధి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపారు.వాల్మీకి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, విగ్రహ ప్రతిష్ట దాతలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యానాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్‌రెడ్డి, సర్పంచ్‌బాలాంజనేయులుగౌడ్,ఎంపీటీసీ విజయలక్ష్మి,ఎంర్పీఎస్ రాష్ట్ర నాయకులు రాంచంద్రయ్య, సర్పంచులు వెంకటరమణ, రాజునాయక్, ఎంపీటీసీనాగన్న,వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు కుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ మన్యం గౌడ్, గ్రామ పెద్దలు శ్యామల ఆంజనేయులు, వాల్మీకి నాయకులు కృష్ణయ్య, వెంకటేష్, శాంతయ్య, ఆంజనేయులు, గ్రామస్థులు కొండలు, వాల్మీకి యువజన సంఘం సభ్యులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ కృష్ణా నాయక్

ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న వాల్మీకి సంఘం సభ్యులు

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

వనపర్తి టౌన్,అక్టోబర్ 9 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో తెలంగాణ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి నివాళిఅర్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, బోయ రిజర్వేషన్ రాష్ట్ర నాయకులు బాలస్వామి నాయుడు, ఐక్యకార్యచరణ కమిటీ సభ్యులు సింగర్ శివలింగం నాయుడు మాట్లాడుతూ రామాయణాన్ని మధురకావ్యంగా మలిచి మానవజాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహనీయుడు,ఆదికవి వాల్మీకి మహర్షి అని ప్రతి ఒక్కరు ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఉన్నతమైన ఆదర్శాలను, మానవతా విలువలను రామాయణం అదగడుగునా మనకు బోధిస్తుందని, వాల్మీకి సంస్కృతంలో మొట్టమొద గొప్ప కావ్యాన్ని మనకు వివరించారు. సమాజ ఉద్ధరణకు ఎలాంటి సాహిత్యం కావాలో, అలాంటి సాహిత్యాన్ని ఉత్తమమైన రీతిలో విశ్వమానవునికి సన్మార్గాన్ని చూపిన మహనీయుడువాల్మీకి మహర్షి అనిఅన్నారు. వాల్మీకి రామాయణాన్ని అనుసరించి, ప్ర ఒక్కరిలో మార్పురావాలని, గొప్పగా ఎదగాలని, ధర్మమార్గాన్ని, వాల్మీకి బోధనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజావాగ్గేయకారుడు రాజారామ్ ప్రకాష్, కొంకల నారాయణ, నరసింహ శర్మ, పిక్కిలి రాము, రఘు నాయుడు, ఖాదర్ పాష, విజయ్, నరేందర్, సిరిగిరి మన్యం,మండ్లవెంకటేష్ నాయుడు, గిరిరాజా చారి, రవి, ఎన్.వెంకటేష్ నాయుడు, ఉంగ్లం శివకుమార్, ఎద్దుల రవి, మండ్ల రఘు, విజయ్, ఈశ్వర్, అంజి, నాగరాజు, రవి కుమార్, శేఖర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జడ్పీచైర్మన్, మున్సిపల్ వైస్‌చైర్మన్...

వనపర్తి మున్సిపల్ పరిధిలోని నాగ వరం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్‌వాకిటి శ్రీధర్,వాల్మీకి సంఘం నాయకులు మండల వేణుగోపాల్, నీలస్వామి, పెద్దముకుల రవి, విజయ్ రాములు వాల్మీకి యువత పెద్దఎత్తున పాల్గొని పూజలు చేసి ఘనంగా నివాళి అర్పించారు. సందర్భంగా వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అయిన తరువాత వాల్మీకి జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహించడం మనందరికి గర్వకారణమని ఏ వర్గానికైనా ఏం చేయాలన్నా అది సీఎం కేసీఆర్ కే సాధ్యమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషితో త్వరలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలిపే కోరికను కూడా తీర్చే మహనీయుడు కేసీఆర్ అవుతారని కొనియాడారు.

ఖిల్లాఘణపురం,అక్టోబర్9 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో వాల్మీకి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, వాల్మీకి సంఘం సభ్యులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ వెంకట రమణ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ప్రపంచానికి కుటుంబ సభ్యుల ప్రేమ, ఆప్యాయతలను తెలిపారని అన్నారు. వాల్మీకి మహర్షి తన జీవితంలో దొంగగా మారి తన తప్పు తెలుసుకొని కుటుంబ సభ్యుల ప్రమేయంతో తన జీవిత మార్గాన్ని మార్పు చేసుకొని రామాయణ కావ్యాన్ని రచించాడని అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరు ఆదర్శంగా చేసుకొని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలని ఆకాంక్షించారు. రామాయణ కావ్యం అన్ని కావ్యాలకు మార్గ దర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి,టీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు విక్రం, సింగిల్‌విండో డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు కుమార్ నాయుడు, ఆంజనేయులు గౌడ్, వాల్మీకి సంఘం నాయకులు కాశీనాథ్, రాములు, చెన్నయ్య, శేఖర్, ఆంజనేయులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండ, అక్టోబర్9, ప్రభాతవార్త: సాంస్కృత భాషలో శ్రీరాముడి చరితను లికించి రామాయణాన్ని అందించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఊర్కొండ మండల కేంద్రంలోని జడ్చర్ల-నల్గొండ జాతీయ రహదారిపై వాల్మీకి మహర్షి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు జంగయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఖలీంపాషాలు పూలమాలలు వేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామయణాన్ని మధుర కావ్యంగా మలిచి మానవ జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన గొప్ప వ్యక్తి వాల్మీకి అని కొనియడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మండల నాయకులు రమేష్, కొమ్ము శ్రీను,బండి మల్లేష్, చందు,వాల్మీకి సంఘం నాయకులు వెంకటయ్య తదితరులు ఉన్నారు.

కృష్ణ,అక్టోబరు 9 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలోని మురహరిదొడ్డి గ్రామ

మహానాయకుడు మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మంత్రిని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్-టిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 9 ప్రభాతవార్త: అకాల వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రం లో లోతట్టు ప్రాంతాలలోని కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, భవనాలు దెబ్బతిన్నాయి. ఈ విషయం ముఖ్య ంత్రి కెసిఆర్ దృష్టికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి తక్షణ సహా యంగా రూ. 100 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఉదయం అడిగి సాయంత్రం వరకు 100 కోట్ల రూపా యల నిధులు పాలమూరు పట్టణ అభివృద్ధికి తీసుకుని రావడాన్ని ఎమ్మార్పీఎస్-టిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపోగు శ్రీనివాస్ స్వాగతిస్తూ ధన్య వాదాలు తెలిపి ఈ సందర్భంగా మంత్రిని హైదరా బాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో ఏ నియోజకవర్గంలో జరగని అభివృద్ధి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో జరుగుతుందన్నారు. అన్ని వర్గాల, మతాల, కులాల ప్రజలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంటనే ఉన్నారన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గం ప్రజలు మంత్రి చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

11న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రాక

-సిల్వర్ జుబ్లి వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం: జెపిఎన్‌సి విద్యాసంస్థల చైర్మన్ కెఎస్ రవికుమార్

మాట్లాడుతున్న జెపిఎన్‌సి విద్యాసంస్థల చైర్మన్ కెఎస్ రవికుమార్

మహబూబ్‌నగర్, అక్టోబరు 9 ప్రభాతవార్త: వలసల జిల్లా వెనుకబడిన జిల్లా అయిన పాలమూరు జిల్లాకు సాంకేతిక విద్యను జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించడం ద్వారా ప్రవేశపెట్టామని జయ ప్రకాష్ నారాయణ ఇన్ ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ కెఎస్ రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రా స్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జుబ్లి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే నా గురువైనటువంటి మాజీ పెట్రో లియం శాఖ మంత్రి, స్వర్గీయ జైపాల్‌రెడ్డి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే సిల్వర్ జుబ్లి వేడుకలను అట్టహాసంగా నిర్వహిస్తామని అన్నారు. తమ కళాశాల పేరుమీద ఉన్న జయ ప్రకాష్ నారాయణజయంతి వేడుకలసందర్భంగా పైన పేర్కొన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించా రు. కార్యక్రమానికి భారతదేశమాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరు కానున్నట్లు వెల్ల డించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు సుదీప్‌రెడ్డి, కళాశాల పిఆర్‌ఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు ఆర్థిక సహాయం, పండ్లు పంపిణీ

చిన్నచింతకుంట, అక్టోబరు 9 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గ ప్రముఖ సామాజిక వేత్త దండు వెంకటేష్ జన్మదినం సందర్భంగా ఆదివారం ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, రోగులకు ఆర్థిక సహాయంతో పాటు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తన గురువు అయిన జడ్పీహెచ్‌ఎస్ కల్వాల్ ప్రధానోపాధ్యాయులు మొహ్మద్ బషీర్ అహ్మద్ సమయాన్ని కేటాయించి పాల్గొన్నారు. కార్ యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు డా. లక్ష్మారెడ్డి సహకరించారు. కార్యక్రమంలో దండు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి గొప్ప పండితుడు

-వాల్మీకి జయంతి వేడుకల్లో సర్పంచ్ బచ్చిరెడ్డి

రాజాపూర్, అక్టోబరు 9 ప్రభాతవార్త: రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి గొప్ప పండితుడు. నేటి తరానికి రామాయణ గ్రంథం ఎంతో మార్గనిర్దేశంగా ఉందని రాజాపూర్ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు కప్పెరి బచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బోయ వాల్మీకి జయంతిని పురస్కరించుకుని రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాంబాయి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప తహసిల్దార్ భరత్, ఆర్ఐ ఖదీర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హన్మగళ్ల నర్సింలు, మార్కెట్ కమిటి డైరెక్టర్ వనపర్తి దేవేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా అల్తాప్ బేగ్, నాయకులు వనపర్తి నరహరి, దస్తగిరి, రాములమ్మ, హరీష్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బోయ కులస్తులు కుర్మయ్య, రాములు, కురుమూర్తి, శంకరయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ

పాన్‌గల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఆదివారం మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లింల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని జామియా మసీదులో శనివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం మసీదులో జరిగిన కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి ఎస్ఐ నాగన్న లు పాల్గొని ముస్లింలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా జామియా మసీదులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముస్లిం యువకులు మండల కేంద్రంలోని పురవీధులగుండా ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. జామియా మసీదు అధ్యక్షుడు సలీం, మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఎస్సై ఆర్థిక సహాయం

చిన్నచింతకుంట, అక్టోబరు9 ప్రభాతవార్త: చదువులో ప్రతిభను కనబరుస్తున్న చిన్నచింతకుంట మండల కేంద్రా నికి చెందిన నిరుపేద కుటుంబంలో ఎంఆర్ రామరాజు, పుష్పమ్మ దంపతులకు జన్మించిన పేద విద్యార్థి ఎంఆర్ రామకృష్ణ చిన్నచింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యాభ్యాసం చేసి 10/10 మార్కులు సాధించాడు. హైదరాబాద్ పట్టణంలోని గౌలిదొడ్డి గురుకుల కళాశాలలో 981 మార్కులతో ఇంటర్ పూర్తి చేశాడు. ఎంసెట్‌లో 9.600, జేఈఈలో జాతీయస్థాయి ఎస్సీ విభాగంలో 5086 ర్యాంకు సాధించాడు. చిత్తూరు జిల్లా సిటీ కాలేజీలో సీటును సాధించాడు. విద్యాభ్యాసం చేసేందుకు గాను సంవత్స రానికి రూ. 2 లక్షలు ఖర్చు అవుతుంది. విద్యార్థి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందుల వలన కూలీ పనులు చేయ డంతో చదివేందుకుగాను వారికి స్థోమత లేని కారణంగా స్థానిక ఎస్సై వై.భాగ్యలక్ష్మిరెడ్డిని ఆర్థిక సహాయం చేయాలని కోరడంతో ఎస్సై స్పందించి ఆదివారం భాగ్యలక్ష్మిరెడ్డి సతీమణి జ్యోతి కుమార్తె లక్ష్మి భవిష్యరెడ్డిల జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థి రామకృష్ణకు చదువుకునేందుకు రూ.15 వేలుఆర్థిక సహాయం అంద జేసినట్లు ఎస్సైతెలిపారు. రామకృష్ణ పై చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసినందుకు ఎస్సైకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జి.ఫిలోగు, ఎస్.శేఖర్, విద్యార్థి తండ్రి రామరాజు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకపోతే ఉద్యమిస్తాం

- **పక్క రాష్ట్రంలో బోయలు ఎస్టీ జాబితాలో ఉన్నారు**
- **బోయలను అన్ని ప్రభుత్వాలు ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నాయి**
- **రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ తిమ్మప్ప**

వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య

పెద్దమందడి, అక్టోబర్ 9 ప్రభాతవార్త: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చకపోతే పార్టీలకతీతంగా ఉద్యమం చేస్తామని రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మెన్ తిమ్మప్ప అన్నారు. ఆదివారం వెల్టూరు గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సాక వెంకటయ్య తో కలిసి ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి స్వార్థ రాజకీయాల కోసం ఎస్టీ జాబితా ఉన్నా వాల్మీకిలను తొలగించి బీసీ జాబితాలోకి చేర్చడం ద్వారా మాకుతీవ్ర అన్యాయం జరి గిందన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత గద్వాల్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని మాట ఇచ్చి దానికి అనుగుణంగానే చెల్లప్ప కమిటీని నియ మించారని అన్నారు. చెల్లప్ప కమిటీ వాల్మీకుల స్థితిగతులను అధ్యానం చేసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కమిటీ సూచన మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించారని కాని కొన్ని న్యాయపరమైన చిక్కులు ఉండడంతో కొంత ఆలస్యం జరిగిందన్నారు. ప్రభుత్వం తరుపున ప్రభుత్వ పెద్దలతో కలిసి త్వరలోనే ఢిల్లీకి వెళ్లి న్యాయ పరమైన చిక్కులను పరిష్కరించి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించేలా కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తారని నమ్మకం మాకు ఉందని అన్నారు. తమకు రాజకీయా పదవుల కంటే కుల బంధుదులు ముఖ్యమని అన్నారు. మా అన్న గట్టు బీముడు ఉన్నప్పుడు కేసీఆర్ పదవులుఇస్తామంటే పదవులు మాకొద్దు మాకులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆనాడే కోరామ న్నారు. అన్ని ప్రభుత్వాలు గత కొన్ని ఏళ్ల నుండి బోయలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని వాల్మీకుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. వాల్మీకులు బాగుపడాలంటే ఖచ్చితంగా ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. మాజీ ఎంపీపీ సాక వెంకటయ్య మాట్లాడుతూ అన్నికులాలకు చేతి వృత్తిలు ఉన్నాయని వాల్మీకులు మాత్రం లేదన్నారు. వాల్మీకులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలంటే ఎస్టీ జాబితాలో చేర్చడం తప్ప మరో గత్యంతరం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని లేకపోతే సాదారణ ఎన్నికలలో తమ సత్తా చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాక యశోదమ్మ, వాల్మీకి సంఘం నాయకులు మమ్మల శ్రీనివాస్‌లు, జింకల బాలరాజు, కావలి ఆంజనేయులు, భీమయ్య, పెద్ద లక్ష్మయ్య, పెద్ద కొండన్న, మలక్ సురేష్, జింకల కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

జడ్చర్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త: మహనీయుల అడుగు జాడల్లో నడుద్దామని వాల్మీకి బోయసంఘం రాష్ట్రనాయకులు ఎంబి బాల కృష్ణ, మీనగ గోపి పిలుపునిచ్చారు. వాల్మీకి మహర్షి జయంతిని మండలంలోఆదివారం ఘనంగా జరుపుకున్నారు. జడ్చర్ల మండలం కురువపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ నల్లవోతు శ్రీని వాసులు ఆధ్వర్యంలో వాల్మీకి విగ్రహానికి పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం మండల నాయకులు పరమటయ్య, యాదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మూసాపేట, అక్టోబరు9 ప్రభాతవార్త : మండలంలోని మూసాపేట, అచాయపల్లి, జానంపేట, చక్రాపూర్ గ్రామాలలో ఆదివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో వాల్మీకులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ లు నిర్వహించారు. ఈ సందర్భంగా అచాయపల్లి సర్పంచ్ చంద్రశే ఖర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోయవాడిగా జన్మించి మహ ర్షిగా పరివర్తనం చెందిన రత్నాకరుడుగా రామాయణం రచించి రామాయణ ఆధారంగా ధర్మపాపాన్ని గావించి శ్రీరాముని లోక పురుషునిగా చిత్రీకరించిన గొప్పమహర్షిగా పాప పుణ్యాలను మనిషి జీవ మనుగడను నేర్పించారన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

పెబ్బేరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త: పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో గల వాల్మీకి భవనం దగ్గర మహర్షి వాల్మీకి విగ్రహానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక సుభాష్ చౌరస్తాలో వాల్మీకి చిత్రపటానికి రాష్ట్ర ఐక్యకార్యచరణ కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు హరిశంకర్ నాయుడు, పెబ్బేరు మండల అధ్యక్షుడు మునీశ్వర్ నాయుడు, బలరాం నాయుడు, కుమాం స్వామి నాయుడు, సర్పంచ్ గోవిందు నాయుడు, శ్రీనాథ్, రవికు మార్, క్రాంతి, సత్యనారాయణ, రామకోటి, నరసింహ నాయుడు, సత్యం, వీరస్వామి, మోహన్, గట్టయ్య, కృష్ణ, మహేష్, రవి, తేజ, కృష్ణ, రవీందర్, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట, అక్టోబరు 9 ప్రభాతవార్త: రామాయణ కావ్యాన్ని మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను ఆదివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామా లలోని వాల్మీకి బోయ కులస్తులు అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల తో జరుపుకున్నారు. మండల కేంద్రంలో వాల్మీకి బోయ కులస్తులు రెండు రోజులపాటు వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను జరు పుకున్నారు. రెండవరోజు కృష్ణానది నుంచి పవిత్ర జలాలను తీసు కుని రాగా గ్రామ చివర నుంచి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ అక్కడ నుంచి బ్యాండ్ మేళాలు, భజన కీర్తన లు, మహిళల బొడ్డెమ్మలతో పవిత్ర జలాల శోభాయాత్ర కొన సాగింది. పవిత్ర జలాలను ఆలయానికి చేర్చి శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పవిత్ర జలాలతో జలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వాల్మీకి బోయ కులస్తులు, మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

కెటిదొడ్డి, అక్టోబరు 9 ప్రభాతవార్త: కెటిదొడ్డి మండలంలోని నందిన్నె, కెటిదొడ్డి గ్రామాలలోవాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ మాట్లాడుతూ వాల్మీకి సోదరులకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లోని మహాకవి వాల్మీకి విగ్రహం నెలకొల్పడం యువకులలో మంచి బుద్ధి, మంచి మార్గంలో వెళ్లాలంటే మన మహాభారతం, రామాయణం వంటి మంచి అవగాహన ఉండాలన్నారు. సంస్కృతి సంద్రపాయాల పట్ల గౌరవం ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలకు రాని ఆలోచన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మన రామాయణ సృష్టికర్త వాల్మీకి మహర్షి జయతిని ప్రభుత్వ పండగగా గుర్తించి అన్ని ప్రభుత్వ కార్యాల యాలలో, అన్ని సంస్థలలో ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహిం చాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. కార్య క్రమంలో గ్రామసర్పంచ్ చిన్నభీమరాయుడు, రాష్ట్ర వినియోగ దారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరుబాబు, మధుసూదన్‌బాబు, గోవిందు, గోపాల్, కొండయ్య, జంగిలప్ప, నాగేష్, మహదేవ్, గద్వాల కిష్టప్ప, గద్వాల కర్రయ్య, ఆయా గ్రామాలవాల్మీకి సంఘనాయకులు, మహిళలు పాల్గొన్నారు.

గద్వాల క్రైమ్, అక్టోబరు 9 ప్రభాతవార్త : మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని గద్వాల డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి పిలుపునిచ్చారు. మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ఆదివారం గద్వాల పట్ట ణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్ర మంలో పలువురు ఇతర అధికారులతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసివాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం డీఎస్పీరంగస్వామి మాట్లాడుతూవాల్మీకి హైందవ ధర్మా నికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామా యణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. వాల్మీకి రచించిన రామాయణం కారణంగానే మనదేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉందని డీఎస్పీ తెలిపారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన రామాయణంతోముడిపడి ఉందని అన్నారు. కార్యక్ర మంలో పలువురుపోలీస్ అధికారులు జగదీష్, కృష్ణ, రజిత పాల్గొన్నారు.

శ్రీరంగాపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయితీ కార్యాలయం దగ్గర గ్రామ పంచాయితీ ఆధ్వ ర్యంలో ఆదివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేశారు. సర్పంచ్ వినిలారాణి కురుమయ్య మాట్లాడుతూ రామాయణ చరిత్ర వ్యాసకర్త వాల్మీకి మహర్షి అని, రామాయణం కేవలం ఒక కావ్యం కాదని, మానవజీవితానికి దిక్సూచి లాంటిదని అన్నారు. రామాయణాన్ని ఆచరిస్తే సమాజంలో పగలు, ప్రతీ కారాలు, ద్వేషాలు ఉండవన్నారు. ఉపసర్పంచ్ చీర్ల శివ సాగర్ మాట్లాడుతూ ఉత్తర భారతదేశ ఆటవిక తెగకు చెందిన వాల్మీకి బతుకుదెరువు కోసం దక్షిణ భారతదేశం నల్లమల్ల అడవుల్లో ఆర్య తెగ వలన జ్ఞానోదయమై సంస్కృతంలో రామాయణాన్ని రాశారని జీవితంలో క్రమశిక్షణ, విలువల గురించి శ్లోకానికి నాంది పలికారు అన్నారు. కార్యక్రమంలో వార్డుమెంబర్ చంద్రశేఖర్, ఆంజనేయులు, తెరాస గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మది ్దలేటి, గ్రామస్థులు భజన పెంటయ్య, బోలమోని ఆంజనేయులు, యాదగిరి, తెలుగు బుచ్చన్న, ఎస్.చంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, కావలిరాము, గ్రామస్తులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

కృష్ణా జలాలకు స్వాగతం పలికిన వాల్మీకి సోదరీమణులు

ఘనంగా కాన్షీరాం వర్ధంతి వేడుకలు

కాన్షీరాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

శ్రీరంగాపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త: భారతదేశంలో బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్సిరాం 16వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం బహుజన్ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ కాన్షిరం 31వ ఏటనే అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన గ్రంథం ద్వారా ప్రేరేపితుడయ్యాడని తన తల్లికి 30 పేజీల ఉత్తరం రాస్తూ ఇక నుంచి నేను కుటుంబ బాంధవ్యాలను తెంచుకుంటున్నాను..నా కోసం మీరు వెతకొద్దు అంటూ బయటికి వెళ్లి చనిపోయే వరకు తిరిగి ఇంటికి వెళ్లలేదని, 1984 ఏప్రిల్ 14న అంబేద్గ్ జయంతి సందర్భంగా బీఎస్పీ పార్టీని స్థాపించాడు. ఒక ఓటు-ఒక నోటు అనే నినాదంతో ప్రజల దగ్గరకు వెళ్లి వారిచ్చే డబ్బులతోనే ప్రచారం చేశాడని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మాయావతిని ముఖ్యమంత్రి గా చేశాడని, 2006 అక్టోబర్ 9న కాన్షీరాం మరణించడని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఆయనకు నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బి.రమేష్, వనపర్తి నియోజకవర్గ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరంగాపురం ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, పార్టీ సీనియర్ నాయకులు ఆర్పీ బీసన్న, మండల సెక్టార్ కార్యదర్శి సి.కురుమన్న, టౌన్ కన్వీనర్ కె.భాస్కర్, వార్డు మెంబర్ చంద్రశేఖర్, నాగరాల స్వామి, బి.రాజు, సి.రాజు, పులెందర్, టౌన్ లక్ష్మన్, ముని, రమేష్, నరేష్, నాగేశ్వర్, జె.రాజు, పాల్గొన్నారు.

గండీడ్, అక్టోబరు 9 ప్రభాతవార్త: మాన్యవర్ కాన్షిరాం 16వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ గిరమోని లక్ష్మినారాయణ, కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ఆశన్న, మాజీ జడ్పీటిసి జంగాళ్ల వెంకటయ్య, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, అభిలాష హెల్పింగ్ అండ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డా. సంగేపోగు సరోజనమ్మ, దళితశక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షుడు పసుల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ద వార్వాల్ బాలస్వామి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నారం దస్తయ్య, రంగారెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి కుందేటి కిష్టయ్య, భగవంతుగౌడ్, బల్సు రుగొండ కనకయ్య, ఏర్పుల అనంతయ్య, వేపూరి శ్రీనివాస్, కొప్పుల మాన య్య, హస్నాబాద్ చంద్రయ్య, గుముడాల ఆంజనేయులు, గండీడ్ హనుమయ్య, మన్సూర్‌పల్లి, కొమిరె శ్రీనివాస్, మెట్టు మొగులయ్య, రాకసుల బండతండా దేవా, మహ్మదాబాద్ తేజ, కృష్ణ, దయ్యాల శ్రీనివాస్, డిజె శ్రీను, చిట్యాల మొగులయ్య, పందుల శంకర్, కొండగళ్ల నవీన్, శ్యామలమ్మ, చెన్నమ్మ, అశోక్ , చిట్యాల ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కాన్షీరాం వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం